


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 09-02-2024 సంపుటి : 06 సంచిక : 152 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఢిల్లీకి సీఎం జగన్




తాడేపల్లి: (ఆంధ్రరేఖ. ప్రతినిధి) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. ఈరోజుసాయంత్రం 5 గంటలకు విజయవాడలోనిగన్నవరంఎయిర్‌పోర్ట్ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరారు. ఈ రాత్రి 1, ముఖ్యమంత్రి జగన్ బస చేస్తారు. అపాయింట్‌మెంట్ షెడ్యూల్ ప్రకారం రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశం కానున్నారుసీఎంజగన్. ప్రధానిమోదీతో భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి జగన్ చర్చించే అవకాశం ఉంది.

## ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

**రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగింపు**

**ఆహార ధరల్లో అనిశ్చితి కారణంగా ద్రవ్యోల్బణం**

**మోనిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను వెల్లడించిన శక్తికాంత్ దాస్**




ముంబై,ఫిబ్రవరి8: కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది. అంతా ఊహించినట్లుగానే రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. భారత వృద్ధిరేటు చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించి నమోదవుతోందని దాస్ తెలిపారు. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ఆహార ధరల్లో అనిశ్చితి ప్రధాన ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతోందని వివరించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతం లోపునకు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి మార్పులేదన్నారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరంగా ఉంటుందని అంచనా వేశారు. వరుసగా 6వ సారి కీలకమైన రెపో రేటుని యథాతథంగా 6.50 శాతంగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో 'మోనిటరీ పాలసీ కమిటీ' నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది ఏడాది ఏప్రిల్ నుంచి ఇదే రేటుని ఆర్బీఐ కొనసాగిస్తోంది. వృద్ధికి ఊతమివ్వడం, ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిధి దాటకుండా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. రెపోరేటు విషయంలో సర్దుబాటు వైఖరిని పాటించాలని ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అభిప్రాయ పడ్డారని చెప్పారు. ధరల పెరుగుదలను నిరంతరం పరిశీలించనున్నట్లు శక్తికాంత్ దాస్ చెప్పారు.

## రాజ్యసభ పోటీలో ముగ్గురు అభ్యర్థులు వీరే..



అమరావతి: వైఎస్సార్‌సీపీ ముగ్గురు రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించింది. రాజ్యసభ బరిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్లా బాబురావు, మేడా రఘునాథ రెడ్డి పేర్లను ఖరారు చేశారు. కాగా, రాజ్యసభ బరిలో నిలిచే ముగ్గురు అభ్యర్థుల పేర్లను వైఎస్సార్‌సీపీ తాజాగా ప్రకటించింది. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ రెడ్డి ఎన్నికల్లో పోటీలో ఉండనున్నారు. ఇక, నేటి నుంచి ఈనెల 15వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలకు 27న పోలింగ్ జరుగనుంది. అనంతరం, అసెంబ్లీలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిసి గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు రాజ్యసభ అభ్యర్థులను ముఖ్యమంత్రి అభినందించారు. మేడా రఘునాథరెడ్డి నందలూరు మండలం చెన్నయ్యగారి పల్లెకు చెందినవారు. మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మేడా రామకృష్ణారెడ్డికి ముగ్గురు కుమారులలో రెండవ కుమారుడు మేడా రఘునాథరెడ్డి. మొదటి కుమారుడు సిట్టింగ్ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి. మేడా రఘనాథరెడ్డి అదే మండలంలోని టంగుటూరులో విద్యాభ్యాసం పూర్తిచేశారు. డిగ్రి పూర్తైన వెంటనే 20 ఏళ్ల వయస్సులోనే బెంగుళూరు కేంద్రంగా నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. 2006లో ఓఖీఐఖీ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం వ్యాపార రంగంలోనే కొనసాగుతున్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 8 డోన్ పట్టణంలో 25వ వార్డు పోఛా సర్కిల్ నందు "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలిచిన తరువాత అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా ఈ వైసిపి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ధర్మవరం గౌతమ్ రెడ్డి ప్రజలకు తెలియజేస్తూ, టిడిపి ప్రభుత్వం వస్తే జరిగే రాష్ట్ర అభివృద్ధి గురించి వివరించారు. వార్డు నాయకులు: పట్టణ టిడిపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా, జంగాల బాలు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి టీఎన్‌టీయూసీ అధ్యక్షులు అజజ్, నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, డోన్ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్ పీరా అన్ని వార్డుల నాయకులు, యూనిట్ ఇంచార్జ్ నీలం ప్రభాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎపి అసెంబ్లీ నిరవధిక వాయిదా

**చివరి రోజు పలు బిల్లులకు ఆమోదం**




అమరావతి,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): ఆంధప్రదేశ్ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. శాసనసభను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. అయితే శాసనసభలో పార్టీ సభ్యుల లెక్కను చెప్పేటప్పుడు స్పీకర్ తడబడటం గమనార్హం. సభలో తనకు ఎదురైన అనుభవాలను చెబుతూ సభ్యుల సంఖ్యను స్పీకర్ తప్పుగా పలికారు. వైసీపీ సభ్యుల సంఖ్యను 151గా పేర్కొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం.. టీడీపీ సభ్యుల సంఖ్యను తప్పుగా చెప్పారు. టీడీపీ సభ్యుల సంఖ్యను కేవలం 2గా చెప్పారు. జనసేన ఒకటి, ఖాళీగా ఉన్న స్థానాల సంఖ్యను ఒకటిగా పేర్కొన్న స్పీకర్ మొత్తం సభ్యులగా సంఖ్యను 175గా తెలిపారు. గురువారం ఉదయం ఏపీ అసెంబ్లీ సమావేశాలు మొదలైన వెంటనే ముందుగా స్పీకర్ తమ్మినేని సీతారాంకు టీడీపీ , వైసీపీ ఎమ్మెల్యేలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆపై జాబ్ క్యాలెండర్‌పై టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం తిరస్కరించారు. దీంతో వాయిదా తీర్మానంపై చర్చించాలని టీడీపీ సభ్యులు పట్టుబట్టారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. గందరగోళ పరిస్థితుల మధ్యనే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎలక్ట్రిసిటీ డ్యూటీ బిల్లుకు సవరణలను ప్రతిపాదించారు. సమావేశాల్లో గురువారం చివరి రోజు ఏపీ సీఎం వైఎస్ జగన్ బడ్జెట్‌పై, ప్రతిపక్ష పార్టీల వ్యవహారం పై సుదీర్ఘంగా మాట్లాడారు. ఈనెల 5న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో మొత్తం 9 బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మూడురోజుల పాటు కొనసాగిన సమావేశాల్లో ప్రతిపక్ష టీడీపీ సభ్యులు అధికార వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ స్పీకర్ పోడియంను చుట్టుముట్టి ఆందోళన నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై పరిష్కరించడంతో జగన్ ప్రభుత్వం విఫలమైందంటూ నిరసన తెలిపారు. ఈనెల 5 న గవర్నర్ ప్రసంగంతో మొదలైన అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ కొనసాగింది. మూడోరోజు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

## రాజ్యసభ ఎన్నికలకు టీడీపీ దూరం

విజయవాడ, ఫిబ్రవరి 8 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత రాజ్యసభలో ప్రాతినిధ్యం కొనసాగుతూ వస్తోంది. పార్టీకి గెలుపోటములు ఎదురైనా.. రాజ్యసభలో మాత్రం టిడిపి సభ్యులు కొనసాగుతూ వచ్చారు. ప్రస్తుతం టిడిపికి ఒకే ఒక రాజ్యసభ సభ్యుడు ఉన్నారు. ఆయనే కనకమెడల రవీంద్ర. వచ్చే నెలలో ఆయన రిటైర్ కానున్నారు. దీంతో రాజ్యసభలో టిడిపికి ప్రాతినిధ్యం లేనట్టే. ప్రస్తుతం ఏపీ నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతో ఎన్నికలకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెలాఖరున ఓటింగ్ జరగనుంది. అయితే తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనూహ్య విజయం దక్కించుకున్నారు. మొత్తం ఆరు స్థానాలకు ఎన్నికలు జరగగా.. చివరి స్థానానికి టిడిపి అభ్యర్థిని నిలిపింది. అప్పటికే నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. కానీ అనూహ్యంగా నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి అభ్యర్థికి ఓటు వేశారు. దీంతో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలుపొందారు. సరిగ్గా ఇటువంటి ఫలితమే రాజ్యసభ ఎన్నికల్లో రిపీట్ అవుతుందని భావిస్తున్నారు. అందుకే టిడిపి అభ్యర్థిని ప్రకటించాలని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అది అంత సులువు అయ్యే పని కాదని తేలుతోంది. ఒకవైపు సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. రాజ్యసభ స్థానం దక్కించుకోవాలంటే దాదాపు 45 ఓట్లు అవసరం. ప్రస్తుతం టిడిపికి ఉన్న బలం 18 మంది ఎమ్మెల్యేలు. ఈ లెక్కన మరో 27 మందిని ఆకర్షించాలి. అది అయ్యే పనియేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ తప్పకుండా విప్ జారీ చేస్తుంది. పార్టీ ఏజెంట్ కు చూపి ఓటు వేయాల్సి ఉంటుంది.

## స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



కర్నూలు, ఫిబ్రవరి 08 : రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్, రిసెప్షన్ సెంటర్లకు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్ ,కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆర్వోలు, నియోజక వర్గ కేంద్రాల తహశీల్దార్లు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ భవనాలను పరిశీలించారు.. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు, రిసెప్షన్ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. ఇంజినీరింగ్ బ్లాక్ లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో 2 నియోజకవర్గాలు, ఆడిటోరియంలో 2 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్,కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ బ్లాక్ కు సంబంధించి ఆ బ్లాక్ ల పక్కనే రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సంబంధిత పోలింగ్ సామగ్రిని అందజేయడానికి సులభంగా ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాయలసీమ యూనివర్సిటీ ఆవరణం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేసి పార్కింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు రానున్న వాహనాలకు నియోజకవర్గాల వారీగా పార్కింగ్ చేసుకునే విధంగా సదుపాయం కల్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి త్రాగు నీరు, భోజన సదుపాయం, బాత్ రూం సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గాలలో విధులు నిర్వహించే సిబ్బందికి నియోజకవర్గాల పేరుతో డ్రస్ కోడ్ లు రూపొందించాలన్నారు..అదే విధంగా ఎన్నికల నిర్వహణ నిమిత్తం ర్యాక్స్, స్టేషనరీ కి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పూర్తిగా బాధ్యత తీసుకొని స్ట్రాంగ్ రూమ్స్ కు కావల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

# సంపాదకీయం

శుక్రవారం 09-02-2024

## అడ్డదారి తొక్కుతున్న టెక్నాలజీ

డీప్ ఫేక్.. ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్న ప్రధాన అంశం. టాప్ సెలబ్రిటీల నుంచి సామాన్య ప్రజలు దీని బారిన పడుతున్నారు. సెలబ్రిటీల ఫొటోలు మార్ఫింగ్ చేయడం, వీడియోల్లో ఫేస్‌ను మార్చి అశ్లీలంగా చూపించడం, వాయిస్‌ను మార్చి ఆన్ లైన్ గేమింగ్ వంటి ప్లాట్ ఫామ్స్‌ను ప్రమోట్ చేయడం వంటివి చేస్తున్నారు. ప్రధాన మంత్రి నుంచి పల్లెల్లో నివసించే సామాన్య పౌరుల దాకా ఈ డీప్ ఫేక్ బాధితులుగా మిగులుతు న్నారు. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినాక డీప్ ఫేక్‌ల బెడద నిత్యకృత్యమైంది. ఏఐ సాంకేతికతను ఉపయోగించి సెలబ్రిటీల ఫేస్‌లను చాలా సులభంగా మార్ఫింగ్ చేస్తున్నారు. ముఖంతో పాటు హావభావాలు, ముఖ కవలికలను అచ్చు గుద్దినట్టు దించేస్తున్నారు. దీంతో ఒరిజినల్ వీడియోలకు ఫేక్ వీడియోలకు కొంచెం కూడా తేడా లేకుండా చేస్తున్నారు. వాయిస్‌లను సైతం ఒరిజినల్‌గా మాట్లాడినట్టే సృష్టిస్తున్నారు. ఈ టెక్నాలజీని క్రియేటివ్, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూపొందించారు. అసాధ్యం అయిన వాటిని ఈ టెక్నాలజీతో సుసాధ్యం చేసి చూపించవచ్చు. యమదొంగ అనే సినిమాలో సీనియర్ ఎన్టీఆర్ వచ్చి జూనియర్ ఎన్టీఆర్ తో స్టెప్పులు వేశాడు. ఇలా చాలా మంది నటీనటులు చనిపోయాక తెరపై తళుక్కున మెరిశారు. ఇదంతా డీప్ ఫేక్ ద్వారానే సాధ్యమైంది. వీటిని మంచి కోసం వాడినంత వరకు బాగానే ఉ ంటుంది. కానీ చాలా మంది కేటుగాళ్లు దీన్ని ఆసరాగా చేసుకుని ఏఐ టెక్నాలజీని ఉపయోగించి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మంచికోసం తయారు చేసిన ఏఐ టెక్నాలజీని ఇతరులను మోసం చేయడానికి, సంస్థలు, ప్రభుత్వాలను మోసం చేయడానికి వినియోగిస్తున్నారుఅధ్యక్షుడు జో బైడెన్ 2020 ఎన్నికల సమయంలో పలుమార్లు డీప్ ఫేక్ బారిన పడ్డారు. మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, డొనాల్డ్ ట్రంప్ సైతం డీప్ ఫేక్ మాయాజాలంతో ఇబ్బందులు పడ్డారు. యుద్ధ సమయంలో పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సైతం సంచలన ప్రకటనలు చేసినట్లు ఈ ఫేకర్లు చాలా పుకార్లే సృష్టించారు. ఆ మధ్య ఒక జర్నలిస్టు బిల్ గేట్స్‌ను చాలా సీరియస్‌గా ప్రశ్నలు అడిగి ఇబ్బందులు పెట్టినట్లు సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అయింది. అది కూడా డీప్ ఫేక్ మాయాజాలమే. ఇటీవల చాలా మంది బాలీవుడ్, టాలీవుడ్ సెలెబ్రిటీలు వివిధ రకాల బ్రాండ్లను ప్రమోట్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ డీపీ ఫేక్ గాళ్లు చేసిన ఘన కార్యాలేడీప్ ఫేక్‌ను అరికట్టడానికి ప్రత్యేకమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉంది. బలమైన చట్టం లేకుంటే డీప్ ఫేక్‌ను తయారు చేసేవాళ్లు మరింత విచ్చలవిడిగా రెచ్చిపోయే ప్రమాదం ఉంది. దీని ప్రభావం అన్ని వ్యవస్థలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ చట్టంలోని 66డి, 67, 67ఎ కింద కంప్యూటర్ ద్వారా మోసం చేయడం, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించడం అనే నేరాలకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించవచ్చు. ఐపీసీ సెక్షన్ 500 కంద పరువు నష్టం కలిగించినందుకు శిక్షించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే డీప్ ఫేక్ ఘటనలను అదుపు చేయడానికి కఠిన చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి.ఒక వీడియో, ఫొటో, స్పీచ్ చూడగానే దాన్ని నిశితంగా పరిశీలి ంచాలి. ఫేక్ కంటెంట్ అని అనుమానం ఉంటే దాన్ని ఇతరులకు ఫార్వర్డ్ చేయకూడదు. అలాంటి మీ మొబైల్‌కు వస్తే వెంటనే డిలీట్ చేయాలి. వ్యక్తిగత ఆడియో, వీడియో లను ఇతరులకు పంపకూ డదు. బ్యాంకు ఖాతాలు, లావాదే వీలు, అకౌంట్ నంబర్లను ఫోన్లలో ఎవరికీ చెప్పకూడదు. మీ ఫోన్ నుంచి సింగిల్‌గా ఉన్న ఫొటోలు షేర్ చేయక పోవడం మంచిది. మీ సోషల్ మీడియా అకౌంట్లకు డీపీలుగా మీరు సింగిల్‌గా ఉన్న ఫొటోలు పెట్టుకోకూడదు.

# శివబాలకృష్ణ కేసు ఈడీ ఎంట్రీ



హైదరాబాద్, ఫిబ్రవరి 8 ,హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమాస్తుల కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఫోకస్ పెట్టాయి. ఈడీ, ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ చేపట్టనుంది. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్ట్‌తోపాటు ఇతర పత్రాల కాపీలన్నీ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ)కి లేఖ పంపింది ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వర్గాలు. ఏసీబీ నుంచి ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు కాపీలు అందిన వెంటనే... ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనుంది. మరోవైపు.. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ (ఐటీ) కూడా ఈ కేసులో ఇన్వాల్వ్ అవుతోంది. బినామీ ఆస్తుల నిషేధ చట్టం కింద శివబాలకృష్ణ బినామీలపై విచారణ జరపనుంది ఆదాయపు పన్ను శాఖ. అధికారాన్ని ఉపయోగించుకుని హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఆయన ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణపై ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. డాక్యుమెంట్ వాల్యు ప్రకారం రూ.250 కోట్ల ఆస్తులను బాలకృష్ణ అక్రమంగా ఆర్జించినట్టు అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఆ ఆస్తుల విలువ నాలుగు రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ కేసులో శివబాలకృష్ణతోపాటు ఆయన సోదరుడు నవీన్‌ను కూడా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వీరిద్దరూ చంచల్‌గూడ జైల్లో ఉన్నారు.బాలకృష్ణ ఇళ్లు, బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో... ఇప్పటివరకు 214 ఎకరాల పొలం, 29 ప్లాట్లు, ఏడు ఫ్లాట్లు, ఒక విల్లా, 5.5 కిలోల బంగారు ఆభరణాలను గుర్తించారు. ఇవన్నీ కలిసి మార్కెట్ విలువ ప్రకారం 250 కోట్లు ఉంటాయని ఏసీబీ అంచనా వేసింది. ఈ కేసులో... బాలకృష్ణ సోదరుడు శివ నవీన్‌కుమార్‌తో పాటు మరో ముగ్గురు బినామీలను గుర్తించామని ఏసీబీ అధికారులు తెలిపారు. శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసులో ఉన్నత స్థాయి అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నామని అన్నారు. బ్యాంకు లాకర్లలో 18 తులాల బంగారం, పాస్ బుక్‌లను కూడా గుర్తించారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టిన పెట్టుబడులపై కూడా పరిశీలిస్తున్నారు ఏసీబీ అధికారులు.

శివబాలకృష్ణను 8రోజులపాటు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించిన ఏసీబీ అధికారులు పలు విషయాలు రాబట్టినట్టు తెలుస్తోంది. అక్రమాస్తులు, బినామీలపై అరా తీసింది. శివ బాలకృష్ణ మేనల్లుడు భరత్‌ను కూడా బినామీగా గుర్తించింది ఏసీబీ. సోదరుడు నవీన్ మాత్రమే కాకుండా... మరో సోదరుడు శివ సునీల్, మేనల్లుడు భరత్ పేరుపై కూడా భారీగా ఆస్తులు గుర్తించారు. బాలకృష్ణతో సంబంధం ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థల ఆదిత్య, ఫీనిక్స్ ప్రతినిధులను సైతం ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఆ రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చి ఊఓఆం మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ వాటాలు తీసుకునున్నట్లు భావిస్తున్నారు. దీనికి సంబంధించి ఆధారాలు బయటకు తీసే పనిలో ఉన్నారు ఏసీబీ అధికారులు. మరోవైపు... ఔటర్ రింగ్‌రోడ్డుతోపాటు రంగారెడ్డి, భువనగిరి, సిద్దిపేట,నల్గొండ, మహబూబ్ నగర్, జనగామ, చౌటుప్పల్ ప్రాంతాల్లో 120 ఎకరాల భూములు ఉన్నట్లు గుర్తించింది. మొత్తంగా... ఏసీబీ విచారణలో లెక్కకు మించి శివ బాలకృష్ణ ఆస్తులు బయట పడుతుండటంతో మరో 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరింది ఏసీబీ. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, ఐటీ కూడా ఈ కేసులో ఎంటర్ అయితే... దర్యాప్తు మరింత లోతుగా జరగుతుంది.

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గత నెలలో అరెస్టయిన హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ రూ.250 కోట్ల మేరకు ఆస్తులు కూడబెట్టినట్లు బుధవారం వెల్లడైంది. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో అతని పేరు మీద, కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట అనేక ఆస్తులు రిజిస్టర్ అయినట్లు అవినీతి నిరోధక శాఖ విచారణలో తేలింది. 214 ఎకరాల వ్యవసాయ భూమి, 29 ప్లాట్లు, వివిధ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలోని ఏడు ఫ్లాట్లు, ఒక విల్లాను యాంటీ గ్రాఫ్ట్ ఏజెన్సీ గుర్తించింది. ఎనిమిది రోజుల పోలీసు కస్టడీలో ఏసీబీ అతడిని ప్రశ్నించడంతో ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల డాక్యుమెంట్ విలువ రూ.13.3 కోట్లు అయితే మార్కెట్ విలువ దాదాపు రూ.250 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. బినామీలుగా వ్యవహరిస్తున్న ముగ్గురు వ్యక్తులను కూడా దర్యాప్తు అధికారులు గుర్తించారు. పోలీసు కస్టడీ ముగియడంతో ఏసీబీ అతడిని కోర్టులో హాజరుపరచగా, చంచల్‌గూడ జైలుకు తరలించారు. అక్రమ ఆస్తులపై తదుపరి విచారణ నిమిత్తం మరోసారి అతడిని కస్టడీకి తీసుకునే యోచనలో ఏసీబీ అధికారులు ఉన్నారు. గత ఎనిమిది రోజులుగా సాగుతున్న విచారణ ఆధారంగా అతడి సోదరుడు శివ నవీన్‌కుమార్‌ను మంగళవారం ఏసీబీ అరెస్టు చేసింది. మూడు రోజుల విచారణ అనంతరం బాలకృష్ణ బినామీగా వ్యవహరిస్తున్న నవీన్‌కుమార్‌ను అరెస్టు చేసింది. బాలకృష్ణ ఆస్తుల్లో 70 శాతం ఆస్తులు అతడి సోదరుడు నవీన్ పేరా మీదే ఉన్నట్లు గుర్తించింది ఏసీబీ. బాలకృష్ణ నివసిస్తున్న ఇంటితోపాటు ఆయన బంధువులు, స్నేహితులు, ఇతర సన్నిహితులకు చెందిన 16 చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. సోదాల్లో అతని ఇంటితోపాటు ఇతర ప్రాంతాల్లో రూ.99,60,850 నగదు, 1,988 గ్రాముల బంగారు ఆభరణాలు, 6 కిలోల వెండి ఆభరణాలు లభించాయి.బాలకృష్ణ తన బంధువులు, సహాయకుల పేర్లతో ఆస్తులు కలిగి ఉన్నట్టు పలు నేరారోపణ పత్రాలు బయటపడ్డాయి. 8.26 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. తన సర్వీసులో అవినీతికి పాల్పడి అనుమానాస్పద మార్గాల్లో ఆస్తులు సంపాదించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాలకృష్ణకు బినామీగా ముగ్గురు వ్యక్తులను ఏసీబీ గుర్తించింది. వారి పేర్లు నవీన్, భరత్, శ్రీకర్?లుగా ప్రకటించింది. వీరితో పాటు మరి కొందరు ఉన్నతాధికారులను కూడా విచారించే అవకాశం ఉందని తెలిపారు ఏసీబీ అధికారులు.


## మా కాలేజీని ముట్టుకుంటే ఖబడ్దార్.. పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం : : గొంగిడి సునిత



యాదాద్రి భువనగిరి : ప్రపంచ ప్రఖ్యాతి పొందే విధంగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారు. రూ.1250 కోట్లతో యాదగిరిగుట్ట ఆలయాన్ని పునర్నిర్మించారు. గ్రీన్ ఆపిల్ సంస్థ కూడా యాదగిరిగుట్ట టెంపుల్‌కు అవార్డు ఇచ్చిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి(ఓఒం ఉనీనిటతి ాబీనితిబిష్ట్రజీ )అన్నారు. గురువారం ఆమె ఆలేరులో మీడియా సమావేంలో మాట్లాడారు. సీఎం రేవంత్ మాట తీరు అందరికి ఆదర్శంగా ఉండాలి.రేవంత్ భాష పట్ల అందరూ అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీని మంజూరు చేసింది. ఎయిమ్స్ కారణంగా మొదట మెడికల్ కాలేజ్ ఇవ్వలేదని మొదట కేసీఆర్ చెప్పిండు. కొట్లాడి యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీ మంజూరు చేపించామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌తో హాస్పిటల్ శంకుస్థాపన చేయలేదన్నారు. అయితయాదగిరిగుట్ట మెడికల్ కాలేజీని సీఎం రేవంత్ రెడ్డి కొండంగల్‌కు తరలించుకు తరలించుకుపోవడం సరైందా.? అని ప్రశ్నించారు. ఈ నెలాఖరు వరకు మెడికల్ కాలేజీ పై స్పష్టత ఇవ్వాలన్నారు. లేదంటే తదుపరి కార్యాచరణ తీసుకుంటాం. అవసరమైతే రిలే దీక్షలకు దిగుతామని హెచ్చరించారు.

## గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలా ఉంది : మధుసూదనాచారి

హైదరాబాద్ : శాసన సభ బడ్జెట్ సమావేశాల( నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగిచారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లాగా ఉందని మాజీ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసుదనాచారి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంలోతెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రస్తావనే లేదన్నారు. కేఈఆర్ఎంబీ విషయంలో దక్షిణ తెలంగాణ ప్రజలు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.కేఈఆర్ఎంబీ ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో లేకపోవడం విచారకరమన్నారు. అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలోనే దేశంలో ఉన్నత స్థాయిలో కేసీఆర్ నిలిపారని పేర్కొన్నారు. అప్పులు తేకుండా మీరు అభివృద్ధి చేయగలరా? కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరిగే విధంగా రాజీ లేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెడుతున్నట్లు ప్రభుత్వం చెప్పింది : కడియం శ్రీహరి

హైదరాబాద్ : బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. ఈ సభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెడుతున్నట్లు ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. నాలుగు రోజులే



సభ నిర్వహిస్తామన్నారు. కనీసం 12 రోజులైనా సభ నిర్వహించాలని కోరినట్లు పేర్కొన్నారు. అవసరమైతే 13న మరోసారి బీఏసీ నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పినట్లు తెలిపారు. త్వరగా బడ్జెట్ ఆమోదించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా సమస్యలు ప్రస్తావించే అవకాశం లేకుండా పోతుందని కడియం శ్రీహరి పేర్కొన్నారు.ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా రెచ్చిపోతున్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. కనీసం ప్రొటోకాల్ పాటించకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ఇచ్చిన 420 హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నిస్తుందనే భయంతో సమావేశాలను త్వరగా ముగిస్తున్నారని కడియం పేర్కొన్నారు.

## చెన్నైలో పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు.. పాఠశాలలు మూత

చెన్నై, ఫిబ్రవరి 8: తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు గురువారం (ఫిబ్రవరి 8) బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. చెన్నై నగరంలోని మొత్తం ఐదు పాఠశాలలకు గురువారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి.దీంతో అప్రమత్తమైన సంబంధిత స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇళ్లకు పంపించారు. అనంతరం ఆయా పాఠశాలలను మూసివేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డిస్పోజల్ స్క్వాడ్‌లతో పాఠశాలలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు.జేజే నగర్, ఆర్ఏ పురం, అన్నానగర్, గోపాలపురం, పరిముణా ప్రాంతాల్లోని 5 ప్రైవేట్ స్కూళ్లకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. తల్లిదండ్రులతో విద్యార్థులను తరలించిన అనంతరం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు సంబంధిత స్కూళ్లలో లభ్యంకాలేదని పోలీసులు తెలిపారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, ఈమెయిల్స్ పంపిన నిందితుడిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపు మెయిల్ పంపిన పాఠశాలల్లో డీఏవీ గోపాలపురంలోని చెన్నై పబ్లిక్ స్కూల్, ప్యారీస్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్ కూడా ఉన్నాయి.కాగా ఇటీవల బెంగళూరులోనూ పలు పాఠశాలలకు ఇదే మాదిరి బాంబ్ బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. గత యేడాది డిసెంబరులో ఒకే రోజు ఏకంగా 68 పాఠశాలలను బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపించారు. పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో అవి నకిలీ బెదిరింపులని పోలీసులు నిర్ధారించారు.



# విశాఖ ఉక్కు పోరాటం...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8 విశాఖపట్నం అనగానే గుర్తుకొచ్చేవాటిలో ఒకటి ప్రకృతి రమణీయమైన సముద్రం కాగా మరొకటి ఆంధ్రులు ఉద్యమించి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో 1966లో చేపట్టిన పోరాటాల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడు మళ్లీ అదే నినాదంతో పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశంతో రాష్ట్రంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నా జగన్ సర్కారు మాత్రం ఏమి పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. విశాఖలో ఉక్కు కర్మాగారం సాధన ఉద్యమంలో 32 మంది ప్రాణత్యాగం చేశారు. పదహారు వేల మందికిపైగా నిర్వాసితులు 22 వేల ఎకరాలు తమ భూములను స్వలాభం చూసుకోకుండా కారుచౌకగా ప్రభుత్వానికి అప్పగించారు. అనేక త్యాగాల ఫలితంగా 1990లో ప్రారంభమైన విశాఖ ఉక్కు పరిశ్రమ 2021 నాటికి వార్షిక టర్నోవర్ రూ. 20 వేల కోట్లకు చేరి రూ. 945 కోట్లు నికర లాభం సాధించిందంటే, ఈ ఘనత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో శ్రమిస్తున్న కార్మికులకు, అధికారులకే దక్కుతుంది. 2021 నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వం వివక్ష ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ. 910 కోట్లు కేటాయించి అంచనాల సవరణతో రూ. 603 కోట్లకు తగ్గించారు. 2023-24 బడ్జెట్‌లో కేటాయింపులను రూ. 683 కోట్లకు పరిమితం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధుల కేటాయింపులు తగ్గుతున్నా రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తన బాధ్యతగా కేంద్రాన్ని ప్రశ్నించ లేదు. దేశంలో కార్పొరేట్ వ్యవస్థ ఆధిపత్యం నడుస్తున్న ప్రస్తుత కాలంలో పారిశ్రామికవేత్తల కళ్లు పచ్చగా సాగుతున్న విశాఖ ఉక్కుపై పడ్డాయి. రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ పెద్దలు కూడా పరోక్షంగా దీనికి సహకరించడం రాష్ట్ర ప్రజల దురదృష్టకరం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ సబ్‌కమిటి 27.01.2021న ప్రకటించగా దీనికి వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు ఉత్తరాంధ్ర చర్చావేదిక తరుపున వివిధ రూపాల్లో పోరాటాలు చేసన్తా సంబంధిత మంత్రిత్వ శాఖలకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలిచ్చారు.

విశాఖ స్టీలు ప్లాంటుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి చొరవేది? విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత రెండు సంవత్సరాలుగా కార్మికసంఘాలు, వివిధ రాజకీయపక్షాలు, ప్రజాసంఘాలు పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడంతో సమస్య పరిష్కారం కాకపోగా, మరింత జఠిలంగా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు గతంలో నిర్వహించిన ప్రజాగర్జన సభలో ఉద్యమానికి మద్దతుగా ఉంటామని చెప్పిన అధికార వైఎస్ఆర్‌సీపీ తన బాధ్యతను విస్మరించింది. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రయవేటీకరణను అడ్డుకునే అవకాశమున్నా వైఎస్ఆర్‌సీపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. న్యాయమైన ఈ అంశంపై అన్ని రాజకీయపార్టీలు మద్దతును జాతీయస్థాయిలో కూడగట్టడంలో వైఎస్ఆర్‌సీపీ విఫలమైంది. కర్మాగారం కింద ఉన్న 22 వేల ఎకరాల భూములపై కన్నువేసిన కార్పొరేట్ సంస్థలకు కర్మాగారాన్ని నడిపే ఆలోచన ఏ కోశాన లేదు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో లోపాయికారి ఒప్పందాలు జరుగుతున్నట్లు, కోట్ల రూపాయల నిధులు చేతులు మారే అవకాశం ఉన్నట్లు ఈ ప్రాంత ప్రజలలో ఉన్న అనుమానాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు స్వంత గనులు లేకపోవడం వల్ల సంవత్సరానికి 2 వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతోంది. 2021-22 వార్షిక టర్నోవర్ రూ. 20 వేల కోట్లు వరకు ఉన్నా కర్మాగారం నష్టాల్లో ఉందనే నెపంతో ప్రయివేటీకరణకు తలుపులు తెరిచారు. ఇందులో భాగంగా ఒడిస్సా మినరల్ డెవలప్‌మెంట్ కంపెనీకి విశాఖ ప్లాంట్ గనుల కోసం 2400 కోట్ల రూపాయలు డబ్బులు చెల్లించినా ప్రయివేటీకరణ కుట్రలో భాగంగా మైనింగ్ తవ్వకాలకి అనుమతులు ఇవ్వలేదు. 2024లో రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సమయం కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై కలిసికట్టుగా ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల ముందు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలను ఒక సదావకాశంగా మల్చుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు వైఎస్ఆర్‌సీపీ ప్రయత్నించకపోతే చివరి అస్త్రం జారవిడ్చుకున్నట్టు అవుతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణతో తమ బతుకులు రోడ్డున పడుతాయని ఉత్తరాంధ్ర ప్రజలు మధనపడుతున్నా ఇవేమీ పట్టని ముఖ్యమంత్రి జగన్, ఆయన మంత్రివర్గ సహచరులు రాజధాని తరలించడంపై దృష్టి పెట్టారు. విశాఖను రాజధాని చేద్దామనుకున్నా ప్రధాన ఆదాయ వనరులైన విశాఖ స్టీల్ ప్లాంట్ లేకుండా ఆర్థికంగా ఎలా నెట్టుకొస్తామనే ఆలోచన కూడా జగన్ ప్రభుత్వం చేయడం లేదు. విశాఖ నగరం అభివృద్ధిలో కీలకమైనవి కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు. అందులో సింహభాగం విశాఖ స్టీల్ ప్లాంట్‌దే. దాదాపు 30 వేల మంది ప్రత్యక్షంగా, మరో లక్ష మంది పరోక్షంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశం తెరమీదకు రావడం ఇది మొదటిసారి కాదు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన పి.వి.నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ప్రయివేటీకరణ ప్రతిపాదనలు వచ్చాయి. ఆ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీలు కలిసికట్టుగా పి.వి.నరసింహారావు గారిని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను విన్నవించగా ఆయన పెద్దమనస్సుతో అప్పుడు ప్లాంటుకు చెందిన ఎనిమిది వేల కోట్ల రూపాయల రుణాలలో నాలుగు వేల కోట్ల రూపాయాల రుణాలను కేంద్ర ప్రభుత్వం ఈక్విటీగా మార్చారు. అంతేకాక మరో రెండు వేల కోట్ల రుణాలను కూడా మాఫీ చేశారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 1600 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నారు. డా. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దివంగత నేత, అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముందు చూపుతో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు బాటలు వేశారు. అందులో భాగంగా 12000 కోట్ల రూపాయల పెట్టుబడితో విశాఖ స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని 3 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు పెంచి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడిన ఘనత దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుంది. 2021 ఫిబ్రవరి 2న కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ప్రకటన చేయగా జగన్ సర్కారు మాత్రం మొక్కుబడిగా లేఖలు రాసి చేతులు దులుపుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మాంగనీసు, సిలికా ముడిపదర్థాలను ప్లాంట్‌కు లభించకుండా గనుల పునరుద్ధరణ లీజులను పథకం ప్రకారం తొక్కిపెట్టి ప్రయివేటీకరణకు పరోక్షంగా సహకరిస్తోంది. విశాఖ ఉక్కుకు మాదారంలోని డోలమైట్ గని లీజును తెలంగాణ 20 ఏళ్లు పొడిగించినా, ఏపీలోని విజయనగరం జిల్లా గర్భాంలోని మాంగనీస్ గనులు, నెల్లిమర్లలోని సిలికా, అనకాపల్లిలోని క్వార్ట్స్, మైనింగ్ లీజును జగన్ సర్కార్ పొడిగించ లేదు.

## ఆశా వర్కర్లు అరెస్టు

కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ లో ఆశా 30మంది కార్యకర్తల అరెస్ట్ అయ్యారు. చలో విజయవాడ పిలుపుకు వెళ్తున్న గోకవరం, కోరుకొండ మండలాల ఆశా కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఆశా వర్కర్ లను అరెస్ట్ చేసి పోలీసు స్టేషను కు తరలించారు. పోలీస్ స్టేషన్ వద్ద బైటాయించి తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేసారు. కనీస వేతనం పెంచలని ,మెటర్నటీ సెలవులు,సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు తగ్గించాలని తమ నిరసన తెలిపారు. పిన ఆశా కార్యకర్తలు.

## ఆశాల అరెస్ట్ కు నిరసన

ఒంగోలు,ప్రకాశం జిల్లా మార్కాపురం లో ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని సిఐటియు నేత దగ్గుబాటి నేత సోమయ్య అన్నారు. గురువారం మార్కాపురం పోలీస్ స్టేషన్ లో అరెస్టులకు నిరసనగా ఆందోళన చేశారు. ఆశా కార్యకర్తలను, సిఐటియు నేతలను ఇంట్లో నుంచి బయటకు రానివ్వకుండా నిర్బంధి ంచడాన్ని ఆయన ఖండించారు. చలో విజయవాడ కు వెళ్లనివ్వకుండా నేతలు, అలాగే గుంటూరులో 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఎత్తులు- పొత్తులు

## ఎవరికి మోదం..ఎవరికి ఖేదం

విజయవాడ, ఫిబ్రవరి 8, టీడీపీ ? బీజేపీ మధ్య మళ్లీ పొత్తు పొడవనుందా? తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ ఢిల్లీ టూర్ వెనుక అసలు టార్గెట్ పొత్తులేనా? ఏపీలో పొత్తులపై సమదూరం పాటించాలనే ఆలోచనకొచ్చిన బీజేపీ మనసు మారిందా..? గతంలో నాలుగు సార్లు పొత్తు పెట్టుకొని విడిపోయిన బీజేపీ, టీడీపీ మళ్లీ జట్టు కడితే.. ఏపీలో రాజకీయంగా ఏం ఉండనుంది? ఓ జాతీయ పార్టీతో అధికారికంగా.. మరో జాతీయ పార్టీతో అనధికారికంగా టీడీపీ పొత్తు కుంటుందంటూ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానమిస్తూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు వెనుక ఉద్దేశమేంటి? అంటే టీడీపీ, బీజేపీ పొత్తుపై సీఎం జగన్‌కు కూడా సంకేతాలు ఉన్నట్లేనా? అసెంబ్లీ ఎన్నికల వేళ తాజా రాజకీయ పరిణామాలు.. టీడీపీ-జనసేన కూటమిలోకి బీజేపీ ఎంట్రీ ఎవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పొత్తుల వ్యవహారంపై ఇన్‌డెప్త్ అనాలసిస్..

పొత్తు వెనుక పరమార్థం!

1. టీడీపీ, చంద్రబాబుతో ఇన్నాళ్లుగా ఉన్న రాజకీయ వైరానికి తెర
2. బీజేపీతో కలిసి ఎన్నికల బరిలోకి దిగాలన్న జనసేన నేత పవన్ కల్యాణ్ ప్రయత్నాల ఫలితం
3. పొత్తు కోసం పోరాడుతున్న బీజేపీ నేతలు పురందేశ్వరి, సుజనాచౌదరి, సీఎం రమేష్ వంటి వారికి ఊపు
4. ఎన్నికలు ఫెయిర్‌గా జరిగే ఛాన్స్!

పొత్తు కుదిరితే ప్రయోజనాలు

1. దేశ వ్యాప్తంగా బీజేపీకి అనుకూలంగా ఉన్న 'ఫీల్ గుడ్ ఫ్యాక్టర్'
2. పోల్ మేనేజ్మెంట్‌లో వైసీపీని ధీటుగా ఎదుర్కోగల నైతిక బలం
3. బీజేపీ మద్దతుతో రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక కృషి చేయగలమన్న భరోసా
4. జగన్‌ను ఏకాకిని చేయగలిగామన్న సంతృప్తి

-పొత్తు కుదిరితే కొత్త చిక్కులు

1. పరిస్థితులకు అనుగుణంగా చంద్రబాబు ప్లేట్ ఫిరాయిస్తారన్న వైసీపీ వాదనకు బలం
2. మైనారిటీలు ఎలా స్పందిస్తారనే అంశం
3. జనసేన, బీజేపీ నుంచి భవిష్యత్‌లో ఎదురయ్యే ఒత్తిడి
4. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై బీజేపీపై ఉన్న విమర్శలకు సమాధానం చెప్పాల్సిరావడం.

# అన్నీ పార్టీల నోట వైనాట్ 175 మాట

విజయవాడ, ఫిబ్రవరి 8 ఎన్నికల వేళ మైలేజ్ కోసం మాటల యుద్ధానికి దిగుతున్నాయి పార్టీలు. ఎవ్వరికెవరూ తగ్గడం లేదు. విపక్షాలు మీసం మెలేస్తూ అధికార పార్టీని కార్నర్ చేస్తుంటే.. అదే స్పీడ్‌తో ప్రత్యర్థుల మతిపోగొట్టేలా కౌంటర్ ఎటాక్‌లతో విరుచుకుపడుతోంది వైసీపీ. ఏపీ గట్టుపై పవర్ పాలిటిక్స్.. రోజురోజుకి హీట్ పెంచేస్తున్నాయి. వై నాట్ 175 టార్గెట్‌తో.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల మార్పులు.. సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావం పూరించింది వైసీపీ. వేర్వేరు పథకాలతో ప్రజలకు జరిగిన మేలు.. మళ్లీ ఎందుకు ఓటు వేయాలో సిద్ధం సభల్లో వివరిస్తున్నారు సీఎం జగన్. మరోవైపు టీడీపీ కూడా ప్రజల మధ్య ఉండేలా వ్యూహాలు రచిస్తోంది. రా.. కదలిరా పేరుతో నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహిస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీని ఆదరించాలని ప్రజల్ని వేడుకుంటున్నారు చంద్రబాబు. సీఎం జగన్ కటౌట్ చూస్తే ప్రభుత్వం పెట్టిన బాధల్ని ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు టీడీపీ అధినేత. మరోవైపు చంద్రబాబు పేరు వింటే ఏం గుర్తుకొస్తుందో చెబుతూ అసెంబ్లీలో నవ్వులు పూయించారు ముఖ్యమంత్రి. సీఎం జగన్ బటన్ నొక్కుడుపైనా విమర్శలు చేశారు చంద్రబాబు. ప్రజలంతా ఆయన ఇంటికి పోయేలా ఒకే ఒక్క బటన్ నొక్కడం ఖాయమన్నారు. ఇక ప్రజల మేలు కోసం 124సార్లు బటన్ నొక్కిన ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు సీఎం జగన్. 2024 తర్వాత వైసీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు చంద్రబాబు. అటు సీఎం జగన్ మాత్రం 175 అసెంబ్లీ.. 25 ఎంపీ సీట్లలో గెలవాల్సిందేనన్నారు. ఒకరు సిద్ధం.. మరొకరు సంసిద్ధం.. పేరు ఏదైనా ఎన్నికల రణక్షేత్రంలో తాడోపేడో తేల్చుకునేందుకు వైసీపీ, టీడీపీ రెడీ అయ్యాయి. మరి ప్రజలు ఎవరి వైపు చూస్తారన్నది చూడాలి

# పక్కా వ్యూహంతో వైసీపీ అడుగులు

తిరుపతి, ఫిబ్రవరి 8 రాజ్యసభ ఎన్నికల విషయంలో జగన్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలను గుణపాఠంగా చేసుకున్నారు. అందుకే ఈసారి ఆ తప్పిదం జరగకుండా చూసుకోవాలని భావిస్తున్నారు. రాజ్యసభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను వైసిపి ప్రకటించింది. వై వి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావుల పేర్లను ఖరారు చేశారు. ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం



నేతలను, మరో ఎస్సీ నేతను ఎంపిక చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ ఎస్సీ నేతను రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు తొలుత జగన్ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేశారు. రాయలసీమలో బలిజ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసులకు టిక్కెట్ నిరాకరించారు. ఆయన స్థానంలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఆరోపణలు, కేసులు ఉన్న విజయానంద రెడ్డికి టికెట్ కట్టబెట్టారు. ఈ కారణంగానే శ్రీనివాసుల కు రాజ్యసభ సీటు ఇస్తారని అంతా భావించారు. కానీ చివరి క్షణంలో కడప జిల్లా రాజంపేటకు చెందిన రఘునాథ్ రెడ్డికి కేటాయించారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ నిరాకరించడంతో.. ఆయన సోదరుడికి రాజ్యసభ ఇచ్చి సంతృప్తి చేస్తున్నారు. అయితే గొల్ల బాబూరావు ఎంపిక వ్యూహాత్మకమేనని తేలుతోంది. సిట్టింగ్లను మార్చారు. కొందరికి స్థానచలనం కల్పించారు. మరి కొందరిని పక్కన పెట్టారు. ఇలా పక్కన పెట్టిన వారిలో ఎస్సీ ఎమ్మెల్యేలే అధికం. వారంతా వైసిపి పైన ఆగ్రహంగా ఉన్నారు. జగన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వీరంతా అనుకుంటే మాత్రం రాజ్యసభ ఓటింగ్ లో తమ ప్రతాపాన్ని చూపగలరు. అందుకే జగన్ వ్యూహాత్మకంగా ఎస్సీ అభ్యర్థిని రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే గొల్ల బాబూరావు ఒకసారి తన అసంతృప్తిని ముఖ్యమంత్రి కార్యాలయం ఎదుట వ్యక్తం చేశారు కూడా. మంత్రివర్గం లోకి తీసుకోకపోవడంతో తీవ్ర కలత చెందిన జగన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు. దీంతో గొల్ల బాబూరావు కు పాయకరావుపేట టిక్కెట్ ను నిరాకరించారు. అనూహ్యంగా రాజ్యసభకు ఎంపిక చేశారు. మరోవైపు టిడిపి దళిత అభ్యర్థిని రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ టికెట్ దక్కని వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి అభ్యర్థి వైపు మొగ్గుచూపితే బాబూరావు ఓడిపోవడం ఖాయం. అదే జరిగితే దళిత అభ్యర్థిని ఓడించారని ప్రచారం ఒకవైపు.. గొల్ల బాబురావు ఇంటికి పంపించామని మరోవైపు వైసీపీ సంతృప్తి పడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఏడో జాబితా టెన్షన్లు

నెల్లూరు, ఫిబ్రవరి 8, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏడో జాబితాపై కసరత్తు కొనసాగుతోంది. పలు లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. మరికొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చే యోచనలో వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు సీఎంవో నుంచి పిలుపు వచ్చింది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ ఆఫీసుకి వెళ్లారు. బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ సీఎం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సీఎంవోకు చేరుకున్నారు. వారంతా సజ్జల రాకమృష్ణారెడ్డి, సీఎం రాజకీయ కార్యదర్శి ధనుంజయరెడ్డిని కలిశారు. వైసీపీలో అసెంబ్లీ, పార్లమెంటు ఇంఛార్జిల మార్పులకు సంబంధించి ఇంకా కసరత్తు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే 6 లిస్టులు విడుదల చేసింది వైసీపీ. ఎక్కువ శాతం అసెంబ్లీ ఇంఛార్జిలకు సంబంధించి మార్పులు జరిగాయి. పార్లమెంటుకు సంబంధించి ఇప్పటివరకు 15 స్థానాలకు ఇంఛార్జిలను ప్రకటించారు. ఇక, ఏడో లిస్టుకు సంబంధించి కసరత్తు కూడా ప్రారంభించేశారు జగన్. ఎక్కడైతే మార్పులు చేర్పులు చేయాలని అనుకుంటున్నారు ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేలను తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకి పిలిపించారు. ఎమ్మెల్యేలతో పాటు కొందరు పార్టీ ఇంఛార్జిలు కూడా తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. పర్చూరు ఇంఛార్జి ఆమంచి కృష్ణమోహన్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి జగన్‌ను కలిశారు. పర్చూరు నుంచి కాకుండా చీరాల నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. ఒంగోలు పార్లమెంటు ఇంఛార్జిగా ఎవరిని నియమించాలి అనే దానిపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పిలిపించిన జగన్.. ఈ విషయంపై ఆయనతో మాట్లాడారు. అవనిగడ్డ ఇంఛార్జిగా సింహాద్రి చంద్రశేఖర్ ను జగన్ ఇప్పటికే ప్రకటించారు. అయితే, వయసురీత్యా తాను తిరగలేను కాబట్టి తన కుమారుడు సింహాద్రి రాంచరణ్ కు అవకాశం ఇవ్వాలని జగన్ ను కోరారు చంద్రశేఖర్. దీనికి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎక్కువగా పార్లమెంట్ స్థానాలపై జగన్ ఫోకస్ పెట్టారు. ఒంగోలు, నెల్లూరు, విజయనగరం, అనకాపల్లి, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గాలకు ఇంఛార్జిలను ప్రకటించాల్సి ఉంది. బాపట్ల లోక్ సభ స్థానంలోనూ మార్పులు చేసేందుకు జగన్ నిర్ణయించారు. ఇందులో భాగంగా బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ ను క్యాంప్ ఆఫీసుకి పిలిపించారు.

# ప్రకాశం జిల్లా లిస్ట్ ఫైనల్ అయినట్టేనా

ఒంగోలు, ఫిబ్రవరి 8 ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న తరుణంలో సీట్ల పంపకాలు, అభ్యర్థులు ఖరారుపై టీడీపీ అధిష్టానం జోరు పెంచింది. జిల్లాలు వారీగా అభ్యర్థులను ఖరారు చేసే పనిలో టీడీపీ అధిష్టానం ఉన్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు ప్రకాశం జిల్లాలో పోటీ చేయబోయే స్థానాలపై జనసేన, టీడీపీ అగ్ర నాయకులు ఒక స్పష్టతకు వచ్చారు. ఈ మేరకు జిల్లాలో ప్రకాశం జిల్లాలో ఒక స్థానం జనసేన కు, మరో ఎనిమిది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నాయి. ఆయా స్థానాల్లో తెలుగుదేశం పార్టీ గతంలో పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులకు అవకాశం కల్పిస్తున్నట్టు చెబుతుండగా.. జనసేన నుంచి పోటీ చేయబోయే అభ్యర్థులపై స్పష్టత రావాల్సి ఉంది. జనసేనకు దర్శి అసెంబ్లీ స్థానం కేటాయిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ నుంచి ఇక్కడ పోటీ చేసేందుకు పలువురు నేతలు సిద్ధంగా ఉన్నారు. పోటీ ఎక్కువగా ఉండడంతో ఎవరికి టికెట్ కేటాయించాలన్న దానిపై జనసేన అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది. ప్రకాశం జిల్లాలోని అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేయబోయే అభ్యర్థులను దాదాపు టీడీపీ అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీలోని ముఖ్య నాయకులు పోటీ చేయబోయే అభ్యర్థులకు సమాచారాన్ని అందించినట్టు ప్రచారం జరుగుతోంది. ఒంగులు నుంచి దామచర్ల జనార్ధన్, కనిగిరి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, అద్దంకి గొట్టిపాటి రవి కుమార్, మార్కాపురం కందుల నారాయణరెడ్డి, పర్చూరు ఏలూరి సాంబశివరావు, గిద్దలూరు ముత్తుమల అశోక్‌రెడ్డి, కొండపి(ఎస్సీ) డోలా బాల వీరాంజనేయస్వామి, యర్రగొండపాలెం(ఎస్సీ) గూడూరి ఎరిక్సన్ బాబు పోటీ చేయబోతున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో వీరంతా పోటీ చేయడం దాదాపు ఖరారు అయినట్టేనని పార్టీ వర్గాలు నుంచి సమాచారం. బీజేపీతో పొత్తు, ఇతర అంశాలు ఏమైనా ప్రభావితం చేస్తే ఒకటి, రెండు స్థానాల్లో మార్పులు ఉంటాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయా స్థానాలను తెలుగుదేశం పార్టీ ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. వైసీపీకి గడిచిన ఎన్నికల్లో ఇక్కడ అత్యధిక స్థానాలు వచ్చాయి. ఈ ఎన్నికల్లోనూ ఆధిపత్యం చెలాయించాలని అగ్ర నాయకత్వం భావిస్తోంది. కానీ, పార్టీలో ఇంటి పోరు, కీలక నేతలు అలక, నేతల మధ్య విభేదాలు వంటి అంశాలు ఇక్కడ పార్టీకి ఇబ్బందిగా పరిణమిస్తున్నాయి. వీటిన్నింటినీ చక్కబెట్టుకుని ఎన్నికల సమయానికి వైసీపీ సిద్ధం కావాల్సి ఉంది. గడిచిన ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ స్థానాలను నిలబెట్టుకోవడం వైసీపీకి సవాల్‌గానే చెబుతున్నా

# కోడికత్తి కేసు శీనుకు బెయిల్

విజయవాడ, ఫిబ్రవరి 8 కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ కు ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. ఏపీ హైకోర్టు గురువారం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. కేసు గురించి మీడియాతో ఎక్కడా మాట్లాడవద్దని నిందితునికి స్పష్టం చేసింది. రూ.25 వేల పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు సమర్పించాలని.. ప్రతీ ఆదివారం ముమ్మిడివరం పీఎస్ లో హాజరు కావాలని ఆదేశించింది. 2018, అక్టోబర్ 25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ పై దాడి కేసులో శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్ పై కొద్ది రోజుల క్రితం న్యాయస్థానం విచారణ చేపట్టింది. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని.. దీంతో నిందితుడు ఏళ్ల తరబడి జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఓ హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండడం సరికాదని న్యాయస్థానానికి వివరించారు. వాదనలు విన్న న్యాయస్థానం.. ఇటీవల తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, నిందితుడు శ్రీనివాస్ కు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2018లో వైసీపీ అధినేత జగన్ ఉత్తరాంధ్రలో పాదయాత్ర చేస్తున్నారు. సీబీఐ కేసులకు సంబంధించి ప్రతి శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో కోర్టుకు హాజరుకావాల్సి ఉండేది. దీంతో అక్టోబర్ 25న మధ్యాహ్నంలోపు పాదయాత్ర ముగించుకుని విశాఖ ఎయిర్ పోర్టుకు వెళ్లారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు వచ్చిన జగన్ వీఐపీ లాంజ్ లోకి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ టీ, కాఫీలు అందించే ఉద్దేశంతో అక్కడి క్యాంటీన్‌లో పని చేస్తున్న శ్రీను కోడికత్తితో ఆయనపై దాడికి పాల్పడ్డాడు. అయితే వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్నారు. చిన్న గాయంతో జగన్ బయటపడ్డారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరి వైద్యం తీసుకున్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి



ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 08 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ నియోజక వర్గంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతతో ఏర్పాటు చేసినటువంటి ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టీడీపీ ఇంచార్జ్ భూమా అఖిలప్రియ గారు అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. మీ ఓటు విధ్వంసానికి కాదు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ మోహన్ రెడ్డి గారు ఇంతవరకు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. డిగ్రీ చదివిన విద్యార్థులను వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారికి 5000 ల జీతంతో బియ్యం బస్తాలు మోపిస్తూ ఊడిగం చేపించు కంటున్నారని ఆమె అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని యువతకు ఆళ్లగడ్డ చుట్టుపక్కల పరిధిలోనే ప్రతీ ఏడాది 5000ల ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. భూమా విఖ్యాత్ మాట్లాడుతూ ఒక కోట కట్టాలన్నా అది యువతకి సాధ్యం అని అన్నారు. అందుకే అవినీతి పునాదిపై నిర్మించిన వైసీపీ కోటను బద్దలు కొట్టి అభివృద్ధి కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి యువత తమ ఓటు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనంత విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణ కు భక్తుల విరాళం..



విభారె న్యూస్ ఫిబ్రవరి08శ్రీశైలం. 08.02.2024 అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,01,116/-లను మంచికంటి భాస్కర్,నల్గొండవారు,రు. 1,00,116లను కే. సూర్యనారాయణ, రంగారెడ్డి జిల్లా వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. వారికి దేవాలయం వారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి శేష వస్త్రము, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. సామి అమ్మవార్లు చిత్రపటాన్ని అందజేశారు..

## ఫోర్ మెన్ లకు ఉత్తమ సేవా అవార్డు...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 8 డోన్ టౌన్ విద్యుత్ శాఖలో ఫోర్ మెన్ పని చేస్తున్న వెంకటేశ్వర్లు, చంద్రశేఖరయ్య, మల్లికార్జున లు మిచాంగ్ తుఫాను సమయంలో డామేజ్ ఫోల్స్, ఫోన్ ఎరక్షన్, డిటిఆర్ ఎరక్షన్ ప్రతిభ కనబరిచినందుకు గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సూపరింటెండ్ ఇంజనీర్(యస్.ఈ ) కార్యాలయంలో ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష రావు మరియు యస్.ఈ. ఉమాపతి లు ఫోర్ మెన్ వెంకటేశ్వర్లు, పోల్ టు పోల్ చంద్రశేఖరయ్య, మల్లికార్జున, సూర్యనారాయణ లకు ఉత్తమ సేవా అవార్డు అందజేశారు. ఈ అవార్డు అందుకున్నందుకు గాను డోన్ టౌన్ స్టాఫ్ శ్రీరాములు, ఉచ్చరెడ్డి, మధు, రసూల్ రవి తదితరులు అభినందనలు తెలియజేశారు



# నిరంకుశ దోపిడీ నుండి రవాణా రంగాన్ని కాపాడుకుందాం.....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 8 రవాణా రంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ,దోపిడీ విధానాల నుండి పోరాటాల ద్వారా కాపాడుకుందామని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు టి.శివరాం వాహన యజమానులకు,డ్రైవర్లకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర మరియు సేగు థియేటర్ ప్రక్కన గల లైట్ మోటార్ వెహికల్స్ స్టాండ్ల దగ్గర కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ,దోపిడీ విధానాల వల్ల రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులైన అనేక మంది ఆటో,లారీ,బస్సు, కారు,జీపు,టాటా మ్యాజిక్, అంబులెన్స్ తదితర వాహనాల పై ఆధారపడి రవాణా రంగ కార్మికులు వాటి యజమానులు లక్షలాది కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ఇప్పటికే పెట్రోల్,డీజిల్, ఇన్సూరెన్స్ ప్రీమియం,వాహన స్పేర్ పార్ట్స్ ధరలు పెరగడం, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21 ద్వారా అన్ని రకాల ఫీజులు,పెనాల్టీలు 10% నుండి 100% వరకు పెంచడంతో వాహన



యజమానులు ప్రతినెల కిస్తీలు కూడా చెల్లించలేక అప్పుల పాలు అయ్యే పరిస్థితులు దాపురించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరో ప్రక్క కార్మికుల కొరత తీవ్రంగా ఉన్నదని దేశంలో 30 శాతానికి పైగా డ్రైవర్ల కొరత ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తున్నదన్నారు.మరో ప్రక్క రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ ప్రమాదానికి కారణమైన డ్రైవర్లకు పదేళ్ల జైలు శిక్ష,10 లక్షల జరిమానా లాంటి ప్రభుత్వ లోప భూయిష్ట విధానాలతో డ్రైవర్లు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారు అన్నారు. ఈ చట్టాలు అమలు అయితే డ్రైవర్లు వాహనాలలో కాకుండా జైళ్లలో మగ్గే పరిస్థితులు దాపురిస్తాయని వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.కనుక రవాణా



రంగాన్ని కాపాడుకోవడానికి ఈనెల 16న జరుగుతున్న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క రవాణా రంగ కార్మికుడు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేన్ పీరా, అజీపీరా,తిరుపాలు,లైట్ మోటార్ వెహికల్స్ యజమానులు,డ్రైవర్లు ప్రకాష్,భాష,వీరారెడ్డి, రామాంజి,లక్ష్మణ్,రాము,రాముడు,ఓబుల్ రెడ్డి,శ్రీరాములు ,ఖలీల్,శ్రీను, జగదీష్,రాజు,వెంకటేశ్వర్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## కేదార్నాథ్ గుడి నిర్మాణానికి లక్ష నూట పదహారు విరాళం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 08- నంద్యాల పట్టణం రైతునగరం సమీపంలో కేదార్నాథ్ స్వామి గుడి నిర్మాణానికి గురువారం భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు లక్ష నూట పదహారు రూపాయలు విరాళం అందజేశారు. అభిరుచి మదు మాట్లాడుతూ హిమాలయ పర్వతాల్లో ఉన్న కేదార్నాథ్ గుడిని సందర్శించాలంటే ఖర్చు తో కూడు కున్న పని. అలాంటి కేదార్నాథ్ స్వామి గుడి ని రైతునగరం పరిధిలో నిర్మిస్తున్నారని తెలుసుకొని నా వంతు సహాయంగా విరాళం ఇవ్వడం జరిగిందని అన్నారు. దేవస్థానం కమిటీ వారు అభిరుచి మదు కు కృతజ్ఞతలు తెలిపారు . భవిష్యత్తులో ఇలాంటి దైవ కార్యాలయాలకు నా వంతు సహకారం ఏళ్ల వేళలా ఉంటుందని తెలిపారు . కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ ఆదినారాయణ. పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్. గంగాధర. బాలన్న. తదితరులు పాల్గొన్నారు.

## సేవలోనే నిజమైన సంతృప్తి....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 8 సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు ఆలా. మధు అన్నారు. గురువారం డోన్ పట్టణం వైస్సార్ నగర్ కి చెందిన వాణి హరి దంపతుల కుమారుడు రోహిత్ పుట్టినరోజు సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణ వీధుల్లో మరియు రైల్వే స్టేషన్ ప్రాంతంలో వుండే యాచకులకు, నిరాశ్రాయులకు, అభాగ్యులకు, వృద్ధులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్ఫూర్తి సభ్యులు రోహిత్ కి జన్మదిన శుభాకాంక్షలు అందించి, ఎంతోమంది పేదలకు భోజన వసతి కల్పించిన రోహిత్ తల్లితండ్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, ఉప్పర్లపల్లి భాస్కర్, యోగ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ నే...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 8 ప్యాపిలి పట్టణంలో ప్యాపిలి మండలం టిడిపి నాయకులతో కలిసి తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత... ఖర్చు పీసనారంత అని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. రూ. 13వేల కోట్లు రెవెన్యూ లోటును... రూ. 44వేల కోట్లకు, 35వేల కోట్ల ద్రవ్య లోటును రూ. 60వేల కోట్ల కు పెంచిన ఘనత బుగ్గనదే పన్నులు బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమి లేవని అన్నారు. ప్రస్తుతం ఏపి అప్పులు రూ. 11.58 లక్షల కోట్లు , మద్యం బాండ్లు రూ. 16,000 కోట్లు. కార్పోరేషన్ హామీలు 1,10,603 కోట్లు. కార్పోరేషన్ తనఖాలు రూ. 94,928 కోట్లు.డిస్కమ్ బకాయిలు రూ. 27,284 కోట్లు. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రూ. 95,400 కోట్లు వైసిపి ప్రభుత్వంలో ఏపి అప్పులు రెట్టింపు అయ్యాయని అన్నారు. 2019లో టిడిపి తీసుకున్నా దాని కంటే 4రెట్లు అప్పు అయిందని, అప్పులాంధ్రప్రదేశ్ గా ఏపిని మార్చిన జగన్ అండ్ కో. వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము స్కామ్ గా మారిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధరలు పెంపు ,పన్నుల భారం, రిజిస్టర్ ఫీజు పెంపు , విద్యుత్ చార్జీలు పెంపు తో రాష్ట్ర ప్రజలు నలిగి పోతున్నారని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ.కోట్లు అవినీతి, నాడు నేడు పేరుతో స్కూల్స్ కు వేసే రంగుల్లో 3వేల కోట్లు అవినీతి.మద్యం మీద వచ్చే డబ్బు తో జగన్ సర్కారు నడుస్తుందని అన్నారు. పేరుకే బీసీ సంక్షేమం... సబ్ ప్లాన్ నిధులు రూ. 75వేల కోట్లు దారి మళ్లింపు,30 పథకాలు రద్దు చేశారని అన్నారు. ఈ సమావేశంలో ప్యాపిలి మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 11న రక్తదాన కార్యక్రమ నిర్వాహకులకు ఆయుష్ యోగ కేంద్రంలో సన్మానం



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 08 ఆయుష్ యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించే స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఆయుష్ యోగ కేంద్ర నిర్వాహకులు ఆనంద్ గురూజి తెలిపారు. ఈ నెల 11వ తేదీ ఆదివారం మున్సిపల్ పార్కులో ఉన్న ఆయుష్ యోగ కేంద్రంలో సన్మాన కార్యక్రమం తో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గెలివి సహదేవుడు,డాక్టర్ చిత్తులూరి మధుసూదన్ రావులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ అదే రోజు శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన దాతలకు సమాజం నుండి తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు పొందేలా వారికి ప్రోత్సాహకాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలను ఆదివారం రోజు జరిగే కార్యక్రమంలో వివరిస్తామని ఆయన తెలిపారు.

## ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహించాలి : కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 08 :- ప్రతి సచివాలయం లో 3 నుంచి 5 గంటల వరకు ప్రతి రోజూ స్పందన కార్యక్రమం నిర్వహించాలని కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 17-13-14 వార్డ్ సచివాలయం ను కమిషనర్ నిరంజన్ రెడ్డి అకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయం నందు పలు రిజిస్టర్లు పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, లబ్ధిదారుల యొక్క లిస్టు లు పరిశీలించారు. మున్సిపాల్టీ పరిధిలో అస్తి పన్నులు. ఖాళీ స్థలాల పన్నులను. నీటి చార్జీలు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదని వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను హెచ్చరించారు. అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి పన్నుల వసూలలో పురోగతి సాధించాలని సూచించారు. అనంతరం కులగణన సర్వే ను పరిశీలించారు . విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. సీనియర్ అసిస్టెంట్ వరా మద్దిలేటి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పంచలింగాల బస్తిపాడు నాగరాజు గారికి కర్నూలు పార్లమెంట్ ఎంపీ సీటు కేటాయించాలి...

### ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీ ఎంపీటీసీ గెలిచి, ఎంపీపీ గత ప్రభుత్యం లోఒక్క సీటు తో ఎంపీపీ సీటు కోల్పోవడం జరిగింది. వైఎస్సార్ సీపీ దౌర్జన్యం ఎదుర్కొన్నరు.. ఏడు నియోజక వర్గంలో బందు వర్గం కలదు. బీసీ.బిఞ బిబి, మైనార్టీ, వర్గాల నుంచి మంచి స్పందన, కలదు. నాగరాజు గతం లో ఎమ్మిగనూరు, అధోని నందు లెక్చరర్ గా పనిచేసి, అందరి కోసం కృషి చేశారు. తెలుగు దేశం పార్టీ ఎంపీ సీటు ఇస్తే, గెలుపు సునసంగా వుంటుంది. కర్నూలు ఎంపీ సీటు, ఇస్తే, లక్ష మెజారిటీ తో గెలుపు వుంటుంది. అని ప్రజా సర్వే ద్వార తేలింది, పంచలింగాల నాగరాజు గారు నిజాయితీ గల గొప్ప వ్యక్తి, ఆయన ఆదర్శ రైతు, కుటుంబంలో పుట్టి, వ్యాపార రంగంలో అగ్రగామిగానున్న గొప్ప వ్యక్తి అని ప్రజా సంఘాలు కూడా, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నాగరాజు గారు స్వామ్యుడు, అందరినీ కలుపుకొని ముందుకు పోయే గొప్ప వ్యక్తి. పార్లమెంట్ లో కర్నూలు జిల్లా సమస్యలు, గళం వినిపించే సత్తా కలదు. ప్రజల కోసం రాజకీయ ప్రవేశం చేసి రైతులకు సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని మాత్రమే వచ్చారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190